నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### అర్జెంటీనాదే 'కోపా అమెరికా'

కోపా అమెరికా సాకర్ చాంపియన్‌షిప్‌ను అర్జెంటీనా గెలుచుకుంది. మియామిలోని హార్డ్‌రాక్ స్టేడియంలో జూలై 15న జరిగిన ఫైనల్లో 1-0తో కొలంబియాను ఓడించింది. ఈ టోర్నీ చరిత్రలో 16వ టైటిల్‌ను అర్జెంటీనా గెలుచుకుంది. కొలంబియా 23 ఏండ్ల తర్వాత ఫైనల్ ఆడింది. కొలంబియా ఆటగాడు జేమ్స్ రోడ్రిగ్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు దక్కింది. అర్జెంటీనా క్రీడాకారుడు లాటరో మార్టినెజ్‌కు 'గోల్డెన్ బూట్' లభించింది. 2022లో ఫిఫా వరల్డ్ కప్‌తో పాటు ఈ టోర్నీలో గెలిచి ఫుట్‌బాల్ చరిత్రలో స్పెయిన్ తర్వాత వరుసగా మూడు మేజర్ టోర్నీలు గెలిచిన రెండో జట్టుగా అర్జెంటీనా రికార్డులకెక్కింది.

# పులుల సంరక్షణ - పర్యావరణ పరిరక్షణ

### ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ), టైగర్ ప్రాజెక్టులు

- జీవవైవిధ్య పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధికి అడవులు, వన్యప్రాణులు ఎంతో కీలకం. కాబట్టి వన్యప్రాణుల పట్ల ప్రజలకు అవగాహన పెంచడంతో పాటు సంబంధిత చట్టాలను సమర్థంగా అమలు చేయాలి.
- సహజ వనరులు, జీవవైవిధ్య పరిరక్షణలో అటవీ జంతువుల పాత్ర ఎనలేనిది. దేశంలో బ్రిటిష్ హయాంలో వన్యప్రాణులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆంగ్లేయులు ఆటవిడుపుగా, మాంసం చర్మం కోసం జంతువులను విచ్చలవిడిగా వేటాడేవారు. అలా వేలాది పులులు, సింహాలు, ఏనుగులు, జింకలను వధించారు. కొందరు రాజులు, నవాబులు సైతం వన్యప్రాణులకు తీరని నష్టం కలిగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం స్వపరిపాలనపై దృష్టి పెట్టడం వల్ల అడవులు, వన్యప్రాణుల పరిరక్షణపై అంతగా శ్రద్ధ వహించలేకపోయింది. ఆ దిశగా చర్యలు చేపట్టడానికి సుమారు పాతికేళ్ల సమయం పట్టింది.
- బ్రిటిష్ పాలకులు తీసుకువచ్చిన అటవీ రక్షణ చట్టం-1927 స్వతంత్ర భారతదేశంలోనూ కొనసాగింది. 1956లో ప్రభుత్వం తొలిసారి అటవీ విధానాన్ని ప్రకటించినప్పటికీ వన్యప్రాణుల సంరక్షణ చట్టం- 1972ను తీసుకువచ్చింది. అడవి జీవులతో పాటు మొక్కల పరిరక్షణకు ఇందులో పెద్దపీట వేశారు. వన్యప్రాణులు వాటి శరీర భాగాల నిల్వ, రవాణా, వ్యాపారాన్ని నిషేధించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించేవారికి మూడు నుంచి ఏడేళ్ల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధిస్తారు.

### ప్రాజెక్టు టైగర్ విజయం

- వన్యప్రాణులను వాటి ప్రాధాన్యం జనాభాను బట్టి వివిధ షెడ్యూళ్ల కింద వర్గీకరించి రక్షణ కల్పిస్తున్నారు. అరుదైన అంతరించిపోతున్న పులులు, సింహాలు, ఏనుగులు, ఎలుగుబంట్లు, కొండచిలువల వంటి జంతువులను ఒకటో షెడ్యూల్, నాగు పాము, కట్ల పాములను రెండో షెడ్యూల్ కింద చేర్చారు. మారుతున్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా వన్యప్రాణుల సంరక్షణ చట్టానికి సవరణలు చేపట్టి 2023 నుంచి అమలు చేస్తున్నారు. అడవిలో ఒక పులి బతకాలంటే అక్కడి పర్యావరణ వ్యవస్థ మొత్తం సజీవంగా ఉండాలి.
- పులులకు ఆహారమైన జింకలు, దుప్పులు వంటివి సమృద్ధిగా లభించాలి. ఆ జీవులకు అవసరమైన గడ్డి, పశుగ్రాసాన్నిచ్చే వృక్షజాతులు, నీటి వనరులు పుష్కలంగా ఉండాలి. అందువల్లే కేంద్ర ప్రభుత్వం పులులను పర్యావరణ వ్యవస్థలో ఈ సమాచారాన్ని తెలియజేస్తూ 'స్టేటస్ ఆఫ్ టైగర్స్' అనే నివేదికను ప్రచురించింది.

### ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్

- ఈమధ్య ఎక్కువగా వార్తల్లో నిలవడానికి గల కారణం. భారత్‌లో పులులు అంతరించిపోకుండా పులుల సంరక్షణ కోసం మైసూర్‌లో ఐబీసీఏను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- భూ గ్రహం మీద జీవిస్తున్న పెద్దపులి (పాంథెరా టైగ్రిస్), సింహం (పాంథెరా లియో), జాగ్వార్ (పాంథెరా ఓంకా), చిరుతపులి (పాంథెరా పార్డస్), మంచు చిరుత (పాంథెరా అన్సియా), కౌగర్ (ప్యూమా కాంకలర్), చీతా (అసినోనిక్స్ జుబాటస్) అనే ఏడు పెద్ద పిల్లుల సంరక్షణ కోసం ఐబీసీఏను ప్రారంభించారు. ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ (5వ) సారాంశ నివేదికను కూడా ప్రధాని విడుదల చేశారు. ప్రాజెక్టు టైగర్‌కు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఒక స్మారక నాణేన్ని కూడా విడుదల చేశారు.

### ఐబీసీఏ గురించి

- 2019, జూలైలో భారత ప్రధాని ఆసియాలో వన్యప్రాణుల వేట, అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రపంచ నాయకుల కూటమికి పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రపంచంలోని ఏడు పెద్ద పెద్ద పిల్లుల రక్షణ, పరిరక్షణ కోసం దృష్టి సారించే అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌ను ప్రారంభించారు.
- పెద్ద పిల్లుల సహజ ఆవాసాలను కలిగి ఉన్న 97 శ్రేణి దేశాలకు చేరుకోవడం ఈ కూటమి లక్ష్యం. ఐబీసీఏ ప్రపంచ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అడవి డెనిజెడ్‌లను ముఖ్యంగా పెద్ద పిల్లులను సంరక్షించే ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుంది.



### కూటమి (ఐబీసీఏ) ప్రాధాన్యం

- ఈ కూటమి ఈ ఏడు పెద్ద పిల్లి జాతుల కోసం పరిరక్షణ ప్రయత్నాలకు సహకరించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు, పరిరక్షకులు, నిపుణులను ఒకచోట చేర్చడానికి ప్రయత్నించింది. ఐబీసీఏ ద్వారా పెద్ద పిల్లి జాతి జంతువులు ఉన్న ఇండోనేషియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి ముఖ్యమైన దేశాలతో పాటు ఇతర దేశాలతో ఈ జాతులను ఉన్నతమైన జాతిగా గుర్తించడంతో పాటు అటవీ ఆవరణ వ్యవస్థలను కాపాడే లక్ష్యంతో 1973లో ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించారు. తొమ్మిది పులుల సంరక్షణ కేంద్రాలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ కింద ప్రస్తుతం 55 కేంద్రాలున్నాయి. ప్రపంచంలోని సుమారు మూడో వంతు పులులు వీటిలోనే ఉండటం విశేషం.
- ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున సాగర్ శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రం తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ సంరక్షణ కేంద్రాలు ఈ ప్రాజెక్ట్ కింద ఏర్పాటయ్యాయి. 1973లో దేశంలోని మొత్తం పులుల సంఖ్య 1811. 2023కు ఆ సంఖ్య 3682కు చేరుకుంది. ఇలా పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణ వెనుక అటవీ అధికారులు, సిబ్బంది కృషి ఉంది. క్లిష్టమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది అటవీ ఉద్యోగులు మరణించారు.

### పులుల జనాభా

- పులుల గణన అనేది పులులు, ఇతర వన్యప్రాణుల ఉనికిని ఫొటో తీయడానికి కెమెరా ట్రాప్‌లను పెడుతున్నారు. పులులను గుర్తించడానికి భౌతిక సర్వేలను నిర్వహించే అటవీ అధికారులు కూడా ఉన్నారు. ఈ దృశ్యాల్లో పులుల జనాభాను లెక్కించేందుకు అలాంటి భౌతిక సర్వేలు, కెమెరా ట్రాప్‌ల ఫలితాలు పర్యావరణ మంత్రిత్వ శాఖ స్వయంప్రతిపత్తి సంస్థ అయిన 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' సైంటిస్టులతో నిర్ధారించారు.
- భారతీయ పులులను అంతరించిపోకుండా కాపాడే కీలకమైన పరిరక్షణ కార్యక్రమం ప్రాజెక్ట్ టైగర్ 50వ సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రధాని మోదీ మైసూర్‌లో అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని తాజా గణన ప్రకారం (2022) దేశంలో కనీసం 3167 పులులున్నాయని వెల్లడించారు.
- 2006 నుంచి ఈ ప్రకృతి దృశ్యాల్లో పులుల సంఖ్యను అంచనా వేయడానికి ప్రతి నాలుగు సంవత్సరాలకోసారి పులుల గణను నిర్వహిస్తారు. అలాగే అవి వృద్ధి చెందడానికి అనుకూలమైన పరిస్థితులను అందించడం కొనసాగిస్తున్నాయా లేదా అని నిర్ణయిస్తున్నారు. అన్ని ప్రకృతి దృశ్యాలు సమానంగా ఉండవు. కొన్ని మెరుగైన పరిస్థితులు, పులుల సంఖ్యను కలిగి ఉంటాయి. మరికొన్నింటిలో తగినంత ఆహారం లేదు. ప్రతి నాలుగేండ్లకు నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ సంరక్షించడంలో జ్ఞానం, నైపుణ్యం, ఉత్తమ అభ్యాసాలను పంచుకోవాలని భారత్ భావిస్తుంది. పరిరక్షణ కోసం సుస్థిర పరిష్కారాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, ఎన్‌జీవోలు, ప్రైవేట్ రంగాల మధ్య సహకారానికి వీలు కల్పించడం కూడా కూటమి లక్ష్యం.

### సంరక్షణలో సవాళ్లు

- వన్యప్రాణుల సంరక్షణలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. చాలా చోట్ల పులుల ఆవాసాలు విచ్ఛిన్నమవుతున్నాయి. వన్యప్రాణులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సంచరించే మార్గాలు (కారిడార్లు) కనుమరుగవుతున్నాయి. మానవులకు వన్యప్రాణులకు మధ్య ఘర్షణలు తలెత్తుతుండటంతో ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు సంభవిస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా వన్యప్రాణుల వేట రవాణా కొనసాగుతుంది. మానవ కార్యకలాపాల వల్ల కాలుష్యం, వాతావరణ మార్పులు ప్రమాదకరంగా మారుతుండటంతో అటవీ ప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. మరోవైపు వన్యప్రాణుల సంరక్షణ కోసం అవసరమైనన్ని నిధులు, సిబ్బంది లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఇటువంటి సవాళ్లను అధిగమించడం అత్యావశ్యకం. ప్రజలకు వన్యప్రాణుల పట్ల అవగాహన పెంచడంతో పాటు స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థల సహకారంతో జంతువుల సంరక్షణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహాయ సహకారాలు ఇచ్చిపుచ్చుకోవడానికి ఇటీవల అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. ప్రకృతి సంపదను కాపాడి భావితరాలకు వారసత్వంగా అందించడానికి ఇలాంటి చర్యలు అవసరం.

### పులుల సంరక్షణ కేంద్రాలు

- దేశంలో ప్రస్తుతం పులుల సంరక్షణ కేంద్రాలు 55 ఉన్నాయి.
- 1973లో ప్రాజెక్ట్ టైగర్‌ను ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారు. 1972 అంచనా ప్రకారం పులుల సంఖ్య 1811కు తగ్గిపోయింది. 1900లో ఉన్న సంఖ్య 55,000.
- పథకం కింద పులుల సంరక్షణకు టైగర్ రిజర్వులను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం మొత్తం 55 టైగర్ రిజర్వులు ఉండగా ఇవి మొత్తం దేశ విస్తీర్ణంలో 2.3 శాతం ఉన్నాయి. ఇప్పుడు 75,796 చ.కి.మీ విస్తీర్ణంలో 55 రిజర్వులను కలిగి ఉంది. ప్రస్తుతం 5 ప్రధాన 'పులి-ప్రకృతి దృశ్యాలు' అభివృద్ధి చెందాయి. అవి..

1) శివాలిక్-గంగా మైదానాలు
2) మధ్య భారతదేశం, తూర్పు కనుమలు
3) పశ్చిమ కనుమలు
4) ఈశాన్య కొండలు, బ్రహ్మపుత్ర మైదానాలు
5) సుందర్బన్స్ ప్రకృతి దృశ్యాలు జీవసంబంధ యూనిట్లుగా పని చేస్తున్నాయి. మొత్తం ప్రపంచంలోని పులుల్లో 75 శాతం వరకు భారత్‌లో ఉన్నాయి.

- 2023, జూలై 29 ప్రపంచ పులుల దినోత్సవం, 5వ పులుల జనాభా లెక్కల విడుదల ప్రకారం దేశంలోని మొత్తం పులుల సంఖ్య 3682. పులుల గణన మొదటగా 2006లో ప్రారంభించారు.
- అత్యధికంగా పులులను కలిగిన రాష్ట్రాలు..
1) మధ్యప్రదేశ్ 2) కర్ణాటక
3) ఉత్తరాఖండ్ 4) మహారాష్ట్ర

### 55 టైగర్ రిజర్వులు

| | |
|---|---|
| 1) జిమ్ కార్బెట్- ఏప్రిల్ 1). దేశంలో మొదటి టైగర్ రిజర్వ్ | ఉత్తరాఖండ్ (1936, |
| 2) బందీపూర్ | కర్ణాటక |
| 3) కన్హా | మధ్యప్రదేశ్ |
| 4) మానస్ | అసోం (విస్తీర్ణంలో పెద్దది) |
| 5) మెల్ఘాట్ | మహారాష్ట్ర |
| 6) పలమావు | జార్ఖండ్ |
| 7) రణథంబోర్ | రాజస్థాన్ |
| 8) సిమ్లిపాల్ | ఒడిశా |
| 9) సుందర్బన్స్ | పశ్చిమ బెంగాల్ |
| 10) పెరియార్ | కేరళ |
| 11) సరిస్కా | రాజస్థాన్ |
| 12) బక్సా | పశ్చిమ బెంగాల్ |
| 13) ఇంద్రావతి | ఛత్తీస్‌గఢ్ |
| 14) నాంధఫా | అరుణాచల్‌ప్రదేశ్ |
| 15) దుద్వా | ఉత్తరప్రదేశ్ |
| 16) కలకడ్ మున్‌దంతురై- | తమిళనాడు |
| 17) వాల్మీకి | బీహార్ |
| 18) పెంచ్ | మధ్యప్రదేశ్ |
| 19) తడోబా అంధేరి | మహారాష్ట్ర |
| 20) బాంధవ్‌ఘర్ | మధ్యప్రదేశ్ |
| 21) పన్నా | మధ్యప్రదేశ్ |
| 22) దంఫా | మిజోరం |
| 23) భద్ర | కర్ణాటక |
| 24) పెంచ్ | మహారాష్ట్ర |
| 25) పక్కే | అరుణాచల్‌ప్రదేశ్ |
| 26) నామేరి అసోం (విస్తీర్ణంలో చిన్నది) | |
| 27) సాత్పూరా | మధ్యప్రదేశ్ |
| 28) అన్నామలై | తమిళనాడు |
| 29) సితనాడి | ఛత్తీస్‌గఢ్ |
| 30) సట్కోసియా | ఒడిశా |
| 31) కజిరంగా | అసోం |
| 32) అచానక్‌మర్ | ఛత్తీస్‌గఢ్ |
| 33) దండేలి | కర్ణాటక |
| 34) సంజయ్ | మధ్యప్రదేశ్ |
| 35) ముదుమలై | తమిళనాడు |
| 36) నాగర్‌హోల్ | కర్ణాటక |
| 37) పరంబికులం | కేరళ |
| 38) సహ్యాద్రి | మహారాష్ట్ర |
| 39) బీఆర్ టెంపుల్ | కర్ణాటక |
| 40) కవ్వాల్ | తెలంగాణ |
| 41) సత్యమంగళం | తమిళనాడు |
| 42) ముకుందరా హిల్స్ | రాజస్థాన్ |
| 43) నవేగావ్- | మహారాష్ట్ర |
| 44) నాగార్జునసాగర్ అండ్ శ్రీశైలం (విస్తీర్ణంలో పెద్దది) | ఆంధ్రప్రదేశ్ |
| 45) అమ్రాబాద్ | తెలంగాణ |
| 46) ఫిలిబిత్ | త్తరప్రదేశ్ |
| 47) బోర్ | మహారాష్ట్ర |
| 48) రాజాజీ | ఉత్తరాఖండ్ |
| 49) ఓరంగ్ | అసోం |
| 50) కమలాంగ్ | అరుణాచల్‌ప్రదేశ్ |
| 51) శ్రీవిల్లిపుత్తూర్ మేఘమలై | తమిళనాడు |
| 52) రాంఘర్ విష్ధారి | రాజస్థాన్ |
| 53) రాణిపూర్ | ఉత్తరప్రదేశ్ |
| 54) వీరాంగన దుర్గావతి | మధ్యప్రదేశ్ |
| 55) ధోల్‌పూర్ | రాజస్థాన్ (చివరిది) |

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068

